**348 వ అధ్యాయం**

# ٣٤٨ - بَابُ النَّهْيِ عَنْ تَجْصِيصِ الْقُبُورِ وَالْبِنَاءِ عَلَيْهَا

# సమాధుల్ని పక్కాగా కట్టి వాటిమీద (గుమ్మటాల మాదిరిగా) కట్టడాలు నిర్మించటం తగదు

١٧٦٩ - عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ أَنْ يُجَصَّصَ الْقَبْرُ، وَأَنْ يُقْعَدَ عَلَيْهِ، وَأَنْ يُبْنَى عَلَيْهِ. رواه مسلم.

1769. హజ్రత్ జాబిర్ (రజి) కథనం: సమాధిని పక్కాగా కట్టించటాన్ని, దాని మీద కూర్చోవటాన్ని, దాని మీద కట్టడం నిర్మించటాన్ని దైవప్రవక్త (స) వారించారు.

(ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని జనాయెజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

సమాధిని పక్కాగా నిర్మించటం ఒక వృధా ప్రయాస మాత్రమే. దానివల్ల మరణించిన వారికి ఎలాంటి ప్రయోజనం దక్కదు. అదీగాక సమాధిని ఆ విధంగా గౌరవించటం, ఆరాధించడం మనిషిని షిర్క్ వైపుకు గొనిపోతుంది. సమాధుల మీద గుంబద్‌లు, గోపురాలు నిర్మించటం కూడా అలాంటిదే. పోతే సమాధుల మీద కూర్చోవటం వాటిలో ఉండే మనుషుల గౌరవానికి విరుద్ధం. కనుక పై మూడు పనులు చేయరాదని ఈ హదీసులో బోధించటం జరిగింది.